యిదిగో కోటాయోంవ్, తెల్సిందమోయ, యీపడు మనూరి పెబ మేగాల్సికి లెగసుద్దంట సూసోకరా!" అన్నాడు బూసాయి.

"అరే నాయినా నుమ్ము లెగవాల—అరహరా!" అనరిశాడు కోటాయి.

"అరహరా!" అనరిశాడు బూసాయి.

"బూసాయ్?"

"ఏందిరా కోటాయ్?"

"ఈ పడు పెచ్చెంద్రామయ్య గిత్తల్ని కట్తాడంట్రా పెబకూ?" అనడిగాడు కోటాయి.

"ఒక పెచ్చెంద్రామయ్య గిత్తలేందీ! అంకమ్మకుమ్మనోళ్ళ కోడెగిత్తెలూ, అయ్యన్నగారి బసవమ్మ బుడంపాడు గిత్తెలూ— మొత్తం యాభై జతలంట్రా యీ పడూ!" అన్నాడు బూసాయి.

"ఆఁ! మరి జవ్వాని సెంచయ్య వాత్తుండాడంట్రా?" అనడిగాడు కోటాయి.

"పళ్ళూడగొట్టించి, బొళ్ళు బొట్టించి దశ్వరబా - వాత్తాడంట్రా!" అన్నాడు బూసాయి.

"అసలు సెంచయ్య లేంది ఆడేంవుండది లేరా! నీకాడ గులాం వుండదంట్రా బూసాయ్?"

"అదొచ్చెలెదు వుండదిరా కోటాయ్."

"బూసాయిపనే రొక్కంగా వుండది, కొంచ కెలా వుండాడు" అని యిశారబడ్డాడు కోటాయి.

"ఎవురు నేనా? సాల్లేరా కోటాయ్! మా సిన్నాయిన పేసీపసి పడదోశాడుగదంట్రా! "కోరి తిరనాలకాడ యాడ వోయ్ సాలూ" అన్నాడ్రా-తూత్- తుబుక్కున వుమ్మాశాడు బూసాయి.

"యీడికి అదీ లేదుగదంట్రా!" అన్నాడు కోటాయి.

"అదేందిరా! మనవంతా ఒక మాటాగా ఎల్దాంఅను కుంటుంటే ఏందిరా కోటాయ్? మీ అయ్యనడిగితే పంపియ దంట్రా?"

"నీకు తెలవనులేరా బూసాయ్? అసలు మనకి మీస కట్టొంచినంటే యీళ్ళకని ఏవున్నా వుంటది లేరా...యిదుగో బూసాయ్, నే యింటికెల్లి యిప్పుడే సెప్పగొట్టాగానీ యీడే వుంటావుగదంట్రా-సగొట్టాగా యవారమేందో-" అంటా గోడ దూకి యింటేప్పులకి గబాగబా బయల్దేరాడు కోటాయి.

"అసలు తేల్చేత్తాంలే ఎల్లి అయ్యనడిగి. అదేం జబ్బో ఎప్పుడన్నా ఏవన్నా అడుగుదామంటే మీసమీసకొట్టా డేం మనిసీ? ఎటువబ్బా సావొచ్చిపడింది? తను పెండ్లెకి పెండ్లెలు పగాకు తాగిబాకిటొచ్చ్యాచ్చ్యగాకి, కొత్తకి కోరి తిరనాలకన్నా పంపిత్తే ఏవో? ఎల్లి అడక్కుండా వూరుకుంటాగా? అమ్మ సెబితే యింటాడంటా? ఏవో. అమ్మా తానికే యినే మద్చయితే యిగనేం? మరి తను కింద టేసు ఒలుక్కుండవా ఏసుకొని కొండకి ఎల్లొచ్చేం? యీపాలి నన్నా పంపియమంటా ఏమంటాడో సూద్దాం. పంపియనంటేనా- నే గావదిన్నే దిసను. ఆమయిన ఏడుత్తా, దేశాలమీనకి లేచిపోతానంటా. అమ్మ ఏడ్సుద్ది. ఆమయిన అయ్యకి గుబుల్దిరిగి "ఎల్లి ఆడే సావు"

ఈ యవ్వారమంతా వయినంగా సూత్తావుండి రంగయ్య కూసేపు నోరు దెరిసి, కాసేపటికి 'కస్సు కస్సు' మంటూ సలిదగ్గు దగ్గి, సుట్ట ముట్టిచ్చుకొని అటనే తంబానికి జారగిలబడి, కళ్లు మూసుకుని మైకంలోపడిపొయ్యాడు ఏదేం సంబాదించనట్టు.

"మా అయ్యగా బువదించావు దా," అంది రమనమ్మ. సల్లగా కోటాయిని బువమూకుళ్ళకాడికి లాగుతా.

"నాం కొద్దే బువ్వా – నే దిననే – ఉహూం ఉహూం."

"ఏన్నాడూ?" అన్నాడు రంగయ్య కళ్ళు దెరవకండా.

"ఏమో తాలుంగు సవ్వా, ఆకాసలు బెదరగొట్టి — దాయ్యా యీడ కూకో యిద్దరం బువదిందాం," అంది రమనమ్మ కంచంలోకి బువ యేత్తా.

"నాం కొద్దే —" అంటున్నాడు కోటాయి, యవ్వారం దారికిరావాలని రమనమ్మ కోసగుంటా.

"అదిగో అంతకే — ఉంద నోరు బట్టు-మారే, నీకు కోటయకొండ యెందుండదో తెల్చాంట్రా కోటిగా?" అంది రమనమ్మ కోటాయి నోట్లో పొంగ్పాకూర ముద్ద పెట్టి.

"క్యాం?" అన్నాడు ముద్దనోట్లో కోటాయి.

"చివరేత్రికి కోటయసామి తిరినాల బలే సంబరంగా వుంటదంట్రా కోటిగా," అంది రమనమ్మ రంగయ్యకల్లి ఒక్కంటితో ఒక సూపు సూత్తా.

"ఏందమ్మా?" అనడిగాడు కోటాయి. రమనమ్మకల్లి, రంగయ్యకల్లి అనుమానంగా సూత్తా.

"ఈ ఏడు మీ అయ్య నన్ను కోటయకొండ తిరనాలకి తీసుకెల్తాడంట్రా," అంది రమనమ్మ నవ్వుతా.

సింహా: ఇవాళేం కొత్తగా మాట్లాడ్తున్నాడే రంగయ్యా?

తిరపతి: నీ డబ్బులుకోసం ఈ మిల్లులోంచి మేమేం పరాయైపోంలే రంగయ్యోవ్. అప్పుపెట్టట, బట్వాడా రాంగానే తీస్చుకోటం మనలో మనకు వాల్తీవుందిగా? ఇచ్చెయ్.

రంగయ్యా: ఈమాటలకేంలే. బట్వాడా ఇచ్చిన రెండు రోజుల్దాకా మొహం తప్పించి మళ్ళీ అప్పులకు ఎగబడ్తారు.

సింహా: మేం ఎప్పుడైనా నీకట్టా చేశాంటయ్యా రంగయ్యా?

రంగయ్యా: మీరంటే మీరుకాదనుకో. ఆ పాసకాలు ఏం చేశాడో తెలుసా? బట్వాడా ఇచ్చిన మూడు రోజులు సిలుస్తున్నా మొహం తప్పించాడు. నాలుగో రోజున ఆ ఫోరుమన్‌తో జగడం పెట్టుకుంటే పనిలోంచి తీసేశారట – ఇహ మొహమన్నా చూపించకుండా అదే పోత పోయినాడు. రూపాయిన్నర సుప్తా.

తిరపతి: మరింకేం? ఆ పాపం మేంగాదుగాచేసింది? ఇచ్చెయ్ బైమైపోతున్నది.

ముస: రంగయ్య కిల్లీ దుకానం ఇదేనంటండీ?

శెశి: మాది పొరుగూళ్లే బాబూ. ఓ పెద్దమడిసి ఈ దుకానం కాడికెళ్లి మిల్లు చంగతులు ఇశారిచ్చమంటేనూ అడుగుతున్నాం.

రంగయ్యా: ఏం? ఏంపనిమీద ఒచ్చారూ?

ముస: మిల్లులో పనేదన్నా దొరుకుతుందేమోనని పదికోసుల దూరాన్నుంచి గంపడాశతో ఒచ్చాంబాబూ.

సింహా: మరి ఈ ముసలయ్య సంగతి ఏమంటావురా తిరపతీ? తిండి తిన్లేదు గావాల్ను చూడు మొహాలు ఎట్ట పీక్కు-బోయినయ్యో?

తిరపతి: కూలిపనేమన్నా దొరకవచ్చునంటావా? రత్నం మేస్త్రీని అడిగి చూద్దామా?

సింహా: వాడుత్త దబ్బెం రకమే! నువ్వు మాట్టాడేది మాట్టాట్టుంటే వాడు అరచెయి ఆడిచ్చేదీ ఆడిస్తానేవుంటాడు, తైలంకోసం.

తిరపతి: అబ్బో అట్టాటిరకం తమరైతే మిల్లులు నడవకేం? కానీ అడిగిచూద్దాం. మనమంటే కొంచెం గురేలే. ఇంజనీరు గారబ్బాయి ఇటే వస్తున్నాడ్రోయ్. పదపోదాం. ఇదిగో ముసలయ్యోవ్ మధ్యాహ్నందాకా. యిక్కడే వుండండి. ఇంటర్వల్ గంట కొట్టంగానే బయటికివస్తాం. వస్తాం రంగయ్యా - వాళ్ళకి కాస్తేమన్నా పెట్టవయ్యోవ్- పదరా సింహాచలం.

ముస: ఇసిత్రమైన మనుసులు!

శేషి: మిల్లుకాడ ఇసువంటి మనుసులుంటారని నేను కల్లో గూడా అనుకోలా! ఆ మాత్రం మాటమన్నుంటే అంతే సాలు.

రంగయ్య: కొంపదీసి వాళ్ళమాటలు నమ్మకు! నేను ముందర చెప్పిందేరైట్. ఎప్పటికైనా మేనేజరంటే మేనేజరే! అయినా మీ అదృష్టం ఎట్టావ్రాసుందో నేనేం చెప్పగల్ను?

.......................

యియ్యాల ఒక్కగింజనంతా దాన్నే తినే పోశానమకో- యిద్దరం పోసుకుంటాం.

అరె నాయనా ఎట్టాటి కోడిగిత్తలు! సూరాయ్ కోడిగిత్తలు! గిత్తలమీన కిష్టమ్మ సెయివేశాడంటే ఒసిక్కరతో తల ఏటుకు పగిలిందన్నమాటే! ఇంకా నెమరేత్తా పండుకున్నారేందే, లెగవండి లెగవండి ఏలయిపోతుండది - దూరపయానం జేశారుగా వాళ్ళు కూసేపు జనపకట్టల్ని తినండి - యియ్యాళ్ళి తినండి. ఎందుకే అట్టజూత్తారూ? సూరాయంటే వాడు వీడనుకుండాగా ఏమో, మీమీన యీగవాలిందంటే యీ సూరాయి పానం ఆవజాన అడ్డంగా పడిపోవల్సిందేననుకోండి- గెనగెన గంటలు, గజ్జెలు, మువ్వలు, కుచ్చులు, గులాం కొట్టుకుంటా - దుమ్మెగుపుతాపోవాలి యీడకే పోయినా- తల్మొండమొయు సూరాయిగిత్తలు - యీ సుబ్బి యింకా పండుకుందేం యీల మిగిలిపోతుందే -

"సుబ్బాం?"

"సాల్లే పూరుకో -"

"లెగవే నా-సిలకా-"

"అదేందమ్మా కోక గుంజుతాడూ-నా చంగ తెగవు-నిదరొస్తుండది-"

"నిదరా? యిదేం సుబ్బారా యిదీ- గంటలు గెనగెన మోగిపోతావుంటే, లెగు లెగూ-"

"అబ్బబ్బబ్బబ్బ యిదేం మొగుడ్రో నాయినా - నా సెవులో మోగియ్యమాక - బుడ్డపుంజుకుమల్లే - అబ్బోబ్ - ఎహా లెగూ నిశిరేత్రి యిదేందంటా-మాయదారి సచ్చినోడా-"

"పుత్తినే తంతాడంట్రా మీ అయ్యా?"

"పుత్తినే ఏం తంతాడో తెలువదుగాని - ఎట్టానబ్బా?"

"ఎట్టనేందిరా ఎల్లి అడక్కా, మొగులు ఉడక్కుండానే ఎట్టానంటాడేం? ఒరేయ్ అంతమంది బొమ్మలాట సూత్తారు, నువ్వు సూత్తే మీ అయ్య తప్పంటాడంట్రా?"

"అనడనుకో, మరి యీ ఎంకటసుబ్బయ్యగోరి గొడ్డసాయిడి సంగతేమంటా?"

"ఆళ్ళమనుసు రారంట్రా బొమ్మలాటసూడనూ?"

"ఎందుకు రారూ! ఆళ్లొచ్చే సన్న గొడ్డసాయిట్టో పండుకోమంటారు."

"ఏందిరా అనేసే, ఆరి గొడ్డసంగతి ఆరికన్న నీ కెక్కు-వెట్టా?"

"బతేదానివే యింకా నయం! అయితే నాకు పెచ్చిచ్చి జీతానికి పెట్టుకుండది పని ఎగ్గొట్టమనెట్టా?"

"ఎవ్వు రన్నారూ, రేత్తిరి గొడ్డ నిదరబోతుంటే నువ్వాడ దేనికంటాదుగానీ? ఒరేయ్ బొమ్మలాటన్నా సూడక బోతే యింక నువేం మడిసివిరా?"

"అదే సూత్తుండా. పేసీ సూత్తే ఎట్ట నగ్గా-?"

"ఎహా ఏం పేసీ రాదులే. ఒక్కపూట - అంపొట్టో యిట్టాటి సమయంలో-ఎల్లి అడగరా మీ అయ్యనీ! మీ అయ్య మంచోళ్ళేరా నాకు తెల్సా."

"ఏం మంచో నాకు తెలవటంలా-"

"సక్కగా మా జేజి వోళ్లోపొంకుకుని, తెల్లార్లా బొమ్మలాట సూత్తా" అంటున్నది సీతాయి.

"ఆఁ, సిగొశావులే" అన్నాడు సూరాయి.

"రావణాయుద్ధం సెబతాడంట నాంచారయ్య! అబ్బ! నువ్వు సైగాల్సిందేనంట! నాంచారయ్య అప్పుడు కేతిగాణ్ణి పత్తే కడుపుబ్బిపోవాల్సిందేనంట! నాంచారయ్య పెళ్లాం బంగారక్క పాటలు బహు యిసురుగా పాడుద్దంట! సెవ్వా పట్టిందాకా మోతి పుట్టిందంట నాంచారయ్య బొమ్మలాటం టే—" అనుకుంటున్నది సీతాయ్.

"ఇదిగో సీతాయో—" అన్నాడు సూరాయ్ కాకబట్టి.
"ఓరి పోరా; నీకన్న ఆకొండాయోళ్ళ నయం" అంది సీతాయి.

"యిదిగో! ఇయ్యాల అరఅర బెమ్మదేవుడు అట్టాం ఒచ్చి నిలబడ్డాచరే, యీ సక్కా సూరాయి బాపన సత్రం కాడ, రావిసెట్టు ఇనకాడ, ఏపసెట్టు వాలుకొమ్మమీన కూకోని, నాంచారయ్య బొమ్మలాటగనక సూడకపోతే — హా రాధనా! —" అంటా గిరుక్కున సెక్రం దిరిగినట్టు తిరిగి బయ్‌మంటా యింటిపు లగెత్తుకెళ్లాడు సూరాయి; సీతాయి అటనే నోరు తెరుసుకు సూత్తుంటే.

ఆమయిస యియ్యాల బొమ్మలాట యవారం ఐసాపైసా తేలవాల్సిందేననుకుంటా వుసిమీన ఇంటికాడిదాకా వచ్చిన సూరాయి యింటిముంగల అరుక్కాడ అటనే జారిపొయ్యాడు, అంతరిచ్చాన దారం తెగిన గాలిపటానికిమల్లే.

ఇంట్లో అయ్య వుండాడు. అమ్మా, అయ్యా ఏందో జోరుమీన మాట్టాడ్తుండాయి. ఇగ అటనే అరుగుమొత్తకాడ సీకట్లో నక్కాడు సూరాయి.

పాలెంలోనే గనక తను యిప్పుడుంటే ఏంజేస్తా వుండే వోడు! పోయిన దీపాలమాశకు యింకా దీపాలమాశ పది రోజులుండనంగానే మారురాకి తను ఓపూలగుమ్మటం గట్టి, పూరిమద్దె బజాన్లో ఆ సివర్నించీ యీసివరికి రయ్ రయ్‌న దిప్పుతా లగెత్తటం గెపితికొచ్చేతలికి ఒక్కపాలి వొళ్ళు జలదరించి నట్టయింది ఎంకటస్వామికి.

కిందటేడు పది తాటాకిసెట్లెక్కి, ఆటికి గులకసళ్ళన్నీ దులిపి, కోటాయిని బతిమిలాడి, పున్నమ్మకొట్లో గంధకం సూరేకారం తెచ్చి ఎన్ని పువ్వొత్తులు కట్టాడు? యీడ అనుమంతయ్యగారి మేడగదులన్నీ గాలించినా ఒక్క తాటాకిసెట్టయినా అగుపియదు.

గదులన్నీ వూడ్సి, యిల్లంతా దిరిగి మేడమెట్లు పది సార్లు ఎక్కి దిగొచ్చాడు ఎంకటస్వామి ఎందుకయిందీ తెలవకుండా.

సీకటయినాక కనకం, సుందరం పువ్వొత్తులు కాలుస్తుంటే తంబంచాటున నిలబడుండ ఎంకటస్వామి మనుసు లావజాన పువ్వొత్తులు కాలుస్తుంటే పాలెంలో తను తంబాలచాటున వూరకనే సేతులు ఎనిక్కిబెట్టుకుని నిలడుండేవోడు కాదనుకున్నాడు.

"నా మొహంలాగనే వున్నయి యీ పువ్వొత్తులు. మరీ ఆ ఏటికాఏటికి యిట్టె పుటిక్కని ఆరిపోతూ దిగనాసిపోతున్నయ్యేం ఖర్మ? వెంకటస్వామి ఏడ్రా – వాడికీ రెండేమన్నా యివంద్రా కాలుస్తాడూ!" అంది అనుమంతయ్య

